విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

## ఈవీఎంల తనిఖీ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి: కలెక్టర్



**విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు :** ఈవీఎంల తనిఖీ ప్రక్రియను ఎలాంట పొరపాట్లుకు తావులేకుండా పకడ్బందీగా, జాగ్రత్తగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ఎంహరి నారాయణన సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయ ప్రాంగణంలోని ఈవీఎంల గోడౌన్ లో ఈవీఎంల పర్యవేక్షణ అధికారి, బెల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈవీఎంల తనిఖీ ప్రక్రియను శుక్రవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియలో వినియోగించే ఈవీఎంల తనిఖీ ప్రక్రియ పకడ్బందీగా, జాగ్రత్తగా చేపట్టాలని సూచించారు. గోడౌన్ వద్ద ఎన్నికలకల కమిషనర్ జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంటజిల్లా రెవెన్యూ అధికారిలవన్న, ఈవిఎంల పర్యవేక్షణ అధికారితెలుగు గంగ స్పెషల్ కలెక్టర్ బి.చిన ఓబులేసు ఉన్నారు.

## పాలస్తీనా మీద ఇజ్రాయెల్ దాడులకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ

**విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు :** పాలస్తీనా మీద ఇజ్రాయెల్ దాడులను ఖండిస్తూ వామపక్షపార్టీల ఆధ్వర్యములో శాంతియుతంగా నిరసనర్యాలీను నేడు ఉదయం10 గం లకు నెల్లూరు నగరంలో కనకమహల్ సెంటర్ వద్ద గల పుచ్చలపల్లి సుందరయ్యవిగ్రహం నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు నిర్వహించనున్నారు. ఈ నిరసన కార్యక్రమం విజయవంతం చేయటకు సిపిఐ నగర సమితి ఆధ్వర్యములో అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. గరలోని సిపిఐ శాఖా కార్యదర్శులు, ప్రజా సంఘాల బాధ్యులు ఖచ్చితంగా సుందరయ్య విగ్రహంవద్దకు 10గంటలకు చేరుకుని ర్యాలీలో పాల్గొనవలసిందింగా సిపిఐ నెల్లూరునగర సమితి కార్యదర్శి అరిగెల నాగేంద్ర సాయి శుక్రవారం ఓ ప్రకటన ద్వారా కోరారు.

## కాకాణితోనే అభివృద్ధి సాధ్యం: ఆవుల తులసి

**విశాలాంధ్ర- మనుబోలు:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని జట్ల కొండూరు ఉపసర్పంచ్ ఆవుల తులసిరాంమ్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం అన్న పుట్టినరోజు వేడుకలు ఆవుల తులసి రామ్ యాదవ్ ఆధ్వర్యంలో కొండూరు సత్రం అంగన్వాడీ స్కూల్ పిల్లల సమక్షం లో కేక్ కట్ చేసి,చోక్లెట్ పంచి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది ,జట్లకొండూరు పంచాయితీ అంగన్వాడీ వాడి స్కూల్ పిల్లలు 60 మందికి స్టీల్ కప్స్ అందజేశారు.2024 సంవత్సరం ఎలక్షన్ లో కాకాణి అన్న అత్యధిక మెజారిటీలో గెలుపొంది శాశ్వత శాసన సభ్యులుగా ఉండాలని ఆ వెంకటేశ్వర స్వామిని వేడుకుంటు న్నామన్నారు. జట్లకొండూరు పంచాయితీ అభివృద్ధి పదం లో నడిపించిన కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నకి మా గ్రామం ప్రజలు జీవితాంతం రుణపడి ఉంటామనిఅన్నారు .ఈ కార్యక్రమం లో అంగన్వాడీ స్కూల్ టీచర్ విజయమ్మ, భారతి, స్కూల్ పిల్లలు,తదితరులు పాల్గొన్నారు.

## గోనుపల్లిలోబాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ:టిడిపి

**విశాలాంధ్ర-రాపూరు :** రాపూరు మండలం లోని గోనుపల్లిలో తెలుగు దేశం పార్టీ తలపెట్టిన బాబు ష్యూరిటీ-భవిషత్ గ్యా రంటీ కార్యక్రమాన్ని నిర్వహించ డం జరిగిందని రాపూరు మండల టిడిపి అధ్యక్షులు దందొలు వేంకటేశ్వరెడ్డి తెలియజేసారు. ఈ సందర్భంగా దందోలు మా ట్లాడుతు వెంకటగిరి నియోజక వర్గం,మాజీ శాసన సభ్యులుమ రియు ఇంచార్జీ కురుగుండ్ల రా మకృష్ణ ఆదేశాల మేరకు, ఐటి డిపి రాష్ట్ర కార్యదర్శి ఘట్టమ నేని రమణ అధ్యక్షతన ము ఖ్య అతిథిగా హాజరైన టిడిపి వేంకటగిరి ఇన్చార్జి కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో క్లస్టర్ -3 ఇంచార్జ్ కొండ్లపూడి రాఘవ రెడ్డి సూచనల మేరకు.రాపూరు మండలం గోనుపల్లి గ్రామం లో గురువారం బాబు షూరిటీ-భవి ష్యత్ కు గారంటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమంలో క్లస్టర్-3 పరిధి లోని బూత్ కన్వీనర్లు అందరికి బాబు షూరిటీ, భవిష్యత్ కు గారంటీ మరియు ఓటరు వెరిఫి కేషన్ గురించి వివరించడం జరి గింది.ఈ కార్యక్రమం లో క్లస్టర్ -4 ఇంఛార్జి నువ్వుల శివరామ కృష్ణ,రాష్ట్ర ఎస్ సి సెల్ కార్య దర్శి పచిగాల్ల రత్నం, రాపూరు పట్టణ అధ్యక్షులు ఏదోటి కోటే శ్వర రావు, మండల ఉపాధ్య క్షులు ఎస్ కె ఖాజా మొహిద్దీన్, మండల మహిళా అధ్యక్షురాలు చిల్లుపూరి రవనమ్మ, స్థానిక గ్రామపార్టీ అధ్యక్షులు దామో దరం నాయుడు, కండే రమ ణయ్య, ఈగ రాజారెడ్డి, ఈగ సాంబ శివారెడ్డి, గంగినేని వేంక టేశ్వర్లు నాయుడు, గోవర్ధన్‌రెడ్డి, క్లస్టర్ -4 ఇంఛార్జి వడ్లపల్లి సింహాద్రి, తమ్మిసెట్టి సాయి, వడ్ల పల్లి బాబు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని తెలుగు దేశంమండల అధ్యక్షులు దందొలు వేంకటేశ్వ రెడ్డి తెలియజేసారు.

## ఘనంగా అంతర్జాతీయ అకౌంటింగ్ దినోత్సవ వేడుకలు

**విశాలాంధ్ర - ఉలవపాడు :** స్థానిక జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉలవపాడులో శుక్రవారం రోజున అంతర్జాతీయ అకౌంటింగ్ దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ జి. లక్ష్మీ సుధారాణి అధ్యక్షతన కామర్స్ విభాగం వారు నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నిజ జీవితంలో ప్రజలు అకౌంటింగ్ ప్రాముఖ్యతను గుర్తించి, అకౌంటబిలిటీతో ప్రవర్తిస్తే ప్రశాంతంగా జీవిస్తారని విలువైన సందేశాన్ని అందించారు. వాణిజ్య శాస్త్ర విభాగం అధ్యాపకురాలు ఎస్. హరిత మాట్లాడుతూ అకౌంటింగ్ లో విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకుంటే భవిష్యత్తులో మంచి ఉద్యోగ అవకాశాలను అందిగించుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోస్టర్ ప్రజంటేషన్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రిన్సిపాల్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్లెకు పోదాం కార్యక్రమం: పాపకన్ను




**విశాలాంధ్ర-రాపూరు :** రాపూరు మేజర్ పంచాయతీలోని రాపూరు సచివాలయం 3 లో పల్లెకు పోదం డిస్ప్లే బోర్డుల కా ర్యక్ర మ నిర్వహించడం జరిగిం ది మండల వైఎస్ఆర్ సీపీ అ ధ్య క్షులు పాపకన్ను దయా కర్ రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలోరాపూ రు లోని సచివాలయం 3 మద్దుల మడుగులో శుక్రవారం రాపూరు ఎంపిండిఓ అప్పాజీ అద్వార్యా న,సీనియ ర్ వైఎస్ఆర్ సిపి నాయకులు శ్రీకిరెడ్డి రాఘవ రెడ్డి చారిటబు ల్ ట్రస్ట్ చెర్మన్ శ్రీకిరె డ్డి శశిధర్ రెడ్డి అద్వర్యములో మధ్యాహ్నం 3 గంట ల నుండి 5 గంటలవరకు జరిగి న డిస్ప్లే బోర్డు కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సీపి అధ్య క్షులు పాపకన్ను దయాక ర్ రెడ్డి, రాపూరు మండల వ్యవసాయ మండలి చెర్మన్, ప్రము ఖపుణ్య క్షేత్రమైన పెంచలకోన దెవస్థాన మాజీ పాలకవర్గ చెర్మ న్ నెల్లూరు రవీంద్రారెడ్డి, రాపూరు మండల జెసిఎస్ ఇన్చార్జి లక్ష్మీ నారయణరెడ్డి రాపూరు ఎంపీపీ కుమ్మరి గుంట ప్రసన్న, వైస్ ఎంపిపి పోలంరెడ్డి పెంచల రెడ్డి,సర్పంచ్ భూపతిజయమ్మ, మండల నాయకులు దుగ్గి రెడ్డి నరసింహారెడ్డి, ఏటూ రు మొ రళి మోహన్ రెడ్డి,బండి రత్నాక ర్ రెడ్డి, మధుసూధన రె డ్డి, మాదమాల పిచ్చిరెడ్డి,మండల నాయకు ల తో ప్రజానాయకుల తో డిస్ప్లే బోర్డు కార్యక్రమము నిర్వహించారు,అసమావేశంలో పాపక న్ను దయాకర్ రెడ్డి, నె ల్లూరు రవీంద్రా రెడ్డి,శ్రీకి రెడ్డి శశిధర్ రెడ్డి,భూపతి జయమ్మ, పలువురు మాట్లాడుతు గత నాల్గు సంవత్స రాలుగా సెక్రటే రియట్ లో అమ లు చెయబడిన డైరెక్ట్ బెనిఫిట్స్ ట్రాన్స్ఫర్ మరియు నాన్ డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ లబ్ధిపొందిన స్కీమ్‌ల యొక్క సంగ్రహా వివరములు తెలియజెసారు.ఈ కార్యక్రమములో మండలస్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## తాగునీరు ఉప్పునీరుగా మరుతోంది

**విశాలాంధ్ర-ముత్తుకూరు:** మండలంలోని పంటపాలెం పంచాయతీ పరిధిలో బోర్లు వేసి ఫ్యాక్టరీలకు నీరు ట్యాంకర్ల ద్వారా తరలిస్తుండటంతో భూగర్భ జలాలు తాగునీరు సైతం ఉప్పునీరుగా మారిపోతుందని సర్పంచ్ ఆలపాక శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిషత్ సాధారణ సమావేశం శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా పంటపాలెంలో భూగర్భ జలాలు ఉప్పునీరుగా మారిపోతున్నాయని, అలాగే డీపు బోర్లు ద్వారా పంటపాలెం చెరువు పైభాగాన ఉన్న గ్రామాలలో రొయ్యలు సాగు చేయడం వల్ల వాటి నుండి వచ్చే వృధా నీటిని తమ చెరువులోనికి వదలడం వల్ల చెరువులో నీరు కూడా ఉప్పునీరుగా మారిపోయి పంట భూములు దెబ్బతింటున్నాయని సభ దృష్టికి తీసుకుని వచ్చారు. ఎంపీపీ గండవరపు సుగుణ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. అలాగే ఆర్టీసీ బస్సులను మండలంలోని అన్ని గ్రామాలకు నడపాలని పలువురు సర్పంచులు కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు బందుల వెంకటసుబ్బయ్య, మండల వైస్ ప్రెసిడెంట్ పోలిరెడ్డి చిన్నపరెడ్డి, విజయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు , పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## హమాలీలకు ప్రతినెల కూలి బిల్లు పదోతేదీలోపు చెల్లించాలి

### వెంకటసుబ్బయ్య ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ

**విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ సివిల్ సప్లై కార్పొరేషన్ మండల స్టాక్ పాయింట్ల నందు లోడింగ్ అన్లోడింగ్ పనులు నిర్వహించు హమాలీలకు ప్రతినెల కూలి బిల్లు పదో తేదీ లోపు చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్సెక్రెటరీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటసుబ్బయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం నెల్లూరు జిల్లా సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ సమావేశం నెల్లూరు సిపిఐ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు పెంచలయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా వెంకట సుబ్బయ్య నెల్లూరు జిల్లా సీనియర్ నాయకులువి.రామరాజు ఏఐటీయూసీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు ఎస్ జిలాని ఖాన్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పెంచలయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ సివిల్ సప్లై కార్పొరేషన్ లో పనిచేస్తున్నమాలీల సమస్యలు గా ఉన్నాయని వాటినిపరిష్కరించడంలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని ముఖ్యంగా కార్మికుల ప్రాడెంట్ ఫండ్ క్లైములు రావడంలేదని చనిపోయిన పని నుండి మానుకున్నా వారికి పిఎఫ్ డబ్బులు వెంటనే చెల్లించాలని అలాగే కొత్తగా పనిలో చేరిన వారికి పీఎఫ్ కటింగ్ చేసి నెంబర్లు ఇవ్వాలని కార్మికులందరికీ సంవత్సరం ముడిగీత పనిచేసిన వారికి చెల్లించాలని అలాగే స్టేజి 2 కాంట్రాక్టర్లు డీలర్కు ఇచ్చే బిల్లులో కటింగ్ చేయకుండా ఇవ్వాలని లారీలు మంచి గా పెట్టాలని డిమాండ్ చేశారు వచ్చే నెలలో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు కార్మికులందరికీ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాధవ వెంకటేశ్వరరెడ్డి పొదలకూరు పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె చేపట్టిన మున్సిపల్ కార్మికులు

### - డిమాండ్లకు అంగీకరించిన మున్సిపల్ కమిషనర్ - మధ్యాహ్నం నుండి విధుల్లోకి వెళ్లిన కార్మికులు

**విశాలాంధ్ర - కావలి:** 5 నెలలుగా పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని, రక్షణ సామాగ్రి అందించాలని మున్సిపల్ కార్మికులు అనేక సార్లు విన్నవించుకున్నప్పటికీ స్పందన లేకపోవడంతో ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్మికులు శుక్రవారం సమ్మె బాట పట్టారు. విధులను బహిష్కరించి తమ డిమాండ్లను పరిష్కరించేంత వరకు సమ్మెలోనే ఉంటామని తెలిపారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం చెపట్టి, అక్కడే బైటాయించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, కావలి నియోజకవర్గ కార్యదర్శి కొప్పార్తి నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు దమ్ము దర్గా బాబు, ఇతర నేతలు విచ్చేసి కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ కార్మికులు కష్టపడి పని చేస్తే కనీసం జీతాలు కూడా ఇవ్వలేకపోవడం దారుణమన్నారు. 5 నెలలుగా కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే వాహనాల మరమ్మత్తుల ఖర్చులు కూడా ఇవ్వడం లేదని, డ్రైవర్లే భరించాల్సి వస్తుందన్నారు. 4 సంవత్సరాలుగా కార్మికులకు అందించవలసిన కొబ్బరి నూనె, సబ్బులు కూడా వెంటనే అందించాలన్నారు. ఈపిఎఫ్, ఈఎస్ ఐ సమస్యలు కూడా పరిష్కరించాలన్నారు. దీనికి స్పందించిన మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ అన్ని డిమాండ్లను పరిష్కరిస్తామని, కార్మికుల న్యాయమైన అన్ని సమస్యలు తీరుస్తామని హామీ ఇచ్చారు. కార్మిక నాయకులు సమ్మెను విరమిస్తున్నట్లు ప్రకటించారు. మధ్యాహ్నం అందరు కార్మికులు విధుల్లోకి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లి అంకయ్య, కావలి పట్టణ అధ్యక్షులు ఆదినారాయణ, గుంజి కిషోర్, తన్నీరు వెంకటేష్, పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

## జగనన్నతోనే సంక్షేమం-జగనన్న రుణం తీర్చుకుందాం

### ఉదయగిరి వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి

**విశాలాంధ్ర-జలదంకి:** వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని ఉదయగిరి వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన జలదంకి లో మరలా రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. జలదంకి లోని కావలి ఉదయగిరి రోడ్డు సమీపంలో జలదంకి గ్రామ నడిబొడ్డున వైయస్సార్సీపి జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో నవరత్నాలను ప్రవేశపెట్టారని, 2019 ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షతో 80 లక్షల మందికి ఆరోగ్య సేవలు అందాయి అన్నారు. 2024లో జరిగే ఎన్నికల్లో మరలా ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ అన్నను ఎన్నుకుందామని, ఆయన రుణం తీర్చుకుందాం అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జలదంకి మండల వైసిపి కన్వీనర్ పాలవల్లి మాలకొండ రెడ్డి మాట్లాడుతూ జలదంకి సచివాలయం 2 పరిధిలో 23 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి సంక్షేమం జరిగిందన్నారు. జలవంకి బిట్ వన్ పరిధిలో 26 కోట్ల మేర పనులు జరిగాయన్నారు. ఒక్క జలదంకి పంచాయతీకి 49 కోట్ల మేర సంక్షేమం అభివృద్ధి జరిగిందన్నారు. జలదంకి సచివాలయం 2వద్ద సంక్షేమ పథకాల శిలాఫలకాన్ని సర్పంచ్ చలంచర్ల అనురాధ చేతుల మీదగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, జడ్పిటిసి వంటేరు శివ లీలమ్మ, జిల్లా ప్రచార కార్యదర్శి ఇసుక మదన్మోహన్ రెడ్డి, జలదంకి మండలం సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, సర్పంచులు తమ్మినేని సతీష్, బోడి మల్ల కృష్ణారెడ్డి, నాయకులు శేషారెడ్డి, దేవరపల్లి మధుసూదన్ రెడ్డి, కోర్సపాటి రామిరెడ్డి, దాకా గోపాల్ రెడ్డి, వాసిపల్లి పద్మనాభ రెడ్డి, దామెర్ల దేవదాసు, సొసైటీ డైరెక్టర్ గొట్టిపాటి ప్రసాద్ నాయుడు, కో ఆప్షన్ సభ్యులు ఫయాజ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ ఖాజా రహంతుల్లా, వాకా శ్రీనివాసరెడ్డి, కమతం సుబ్బారావు, ఆతిన శ్రీనివాసులు, పలువురు నేతలు పార్టీ కార్యకర్తలు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కందుకూరులో టిడిపికి పెరుగుతున్న మద్దతు

**విశాలాంధ్ర-కందుకూరు రూరల్:** పట్టణంలోని 13వ వార్డు బండపాలెం, బ్రహ్మంగారి గుడి ప్రాంతాల్లో శుక్రవారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం ద్వారా టిడిపి కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన ఉదయం 6 గంటల నుంచే వార్డులో తిరుగుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలు తెలుసుకుంటూ వారికున్న సమస్యలు పింఛన్లు, రెవెన్యూ సమస్యలు, రోడ్లు, సైడు కాలవలు, పారిశుధ్యం, సొంతిల్లు, నివేసన స్థలాలు తదితర సమస్యలను మహిళలు ఆయన కు తెలియజేశారు. వైసిపి పాలనలో ధరలు, చార్జీలు పెరగడం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడం, పెచ్చుమీరిన దోపిడీ, అభివృద్ధి లేకపోవడాన్ని నాగేశ్వరరావు వద్ద స్థానికులు ప్రస్తావించారు. కష్టాలన్నీ త్వరలోనే తీరిపోయి మంచిరోజులు వస్తాయని ధైర్యంచెబుతూ ఇంటూరి నాగేశ్వరరావు భరోసా ఇచ్చారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేయబోయే తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, యువగళం నిది, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ల పంపిణీ, రైతులకు ఆర్థిక సహాయం, బీసీలకు రక్షణ చట్టం పథకాలను వివరించిన నాగేశ్వరావు అందరి బాధలు తొలగిపోవాలన్నా, రాష్ట్రానికి మంచి జరగాలన్నా, చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావాల్సిందేనని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో అందరూ టిడిపికి మద్దతు పలకాలని, దుర్మార్గపు జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంపాలని పిలుపునిస్తూ కరపత్రాలు పంచారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు యల్లంటి మాల్యాద్రి, వార్డు నాయకులు కనకరాజు, బూసి రాజ, బెంగళూరి సుధాకర్, వరప్రసాద్, కిషోర్, శీను, కోటపురి శీను, చెంచు కృష్ణ ,జక్కుల హరి, బలరాం, వెంకటేశ్వర్లు, కాకుమాని మాల్యాద్రి, గుమ్మడి బ్రహ్మయ్య, గుమ్మడి శివ, గల్లా రాధా, హరి, కాకుమాని రవి, గోలి ఏడుకొండలు, నాయకులు చదలవాడ కొండయ్య, నాదెళ్ల వెంకట సుబ్బారావు, చిలకపాటి మధుబాబు పద్దెళ్ల రవిచంద్ర, బెజవాడ ప్రసాదు, రాయపాటి శ్రీనివాసరావు, షేక్ మున్నా, రావి వెంకటేశ్వర్లు, చేకూరి వీరాస్వామి, నవులూరి మాలకొండయ్య, సయ్యద్ జియావుద్దీన్, కరిముల్లా, దార్ల శీను, లింగాబత్తిన మాల్యాద్రి మణికే మాల్యాద్రి ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిన ముఖ్యమంత్రి

### ఘనంగా పల్లికి పోదాం కార్యక్రమం

**విశాలాంధ్ర- అనుసముద్రంపేట:** జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని వర్గాల ప్రజల సంక్షేమాన్ని రాష్ట్ర అభివృద్ధిని సమానంగా పరుగులెత్తించారని ఎంపీపీ బి పద్మజా రెడ్డి, జడ్పిటిసి పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ, జెసిఎస్ మండల కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాలమేరక ఏ.ఎస్.పేట బిట్‌బి1 సచివాలయం నందు పల్లెకుకు పోదాం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తాజున్నిసా భర్త జీలాని బాషా,ఏ.ఎస్.పేట మండల ఎంపీపీ బోయళ్ళ పద్మజా రెడ్డి , జే సి ఎస్ మండల కన్వీనర్ ఫుల్ మీ వెంకట రమేష్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ నాయకులు కోటి రెడ్డి ,,మాజీ ఎంపీటీసీలు షేక్.షబ్బీర్ బాషా,ముజీర్, వైఎస్ఆర్సీపీ నాయకులు, సచివాలయం కన్వీనర్లు,సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు,మరియు పంచాయతీ వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జగన్ ఎందుకు సీఎం కావాలి కార్యక్రమం

**విశాలాంధ్ర-ముత్తుకూరు:** వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎందుకు కావాలి అనే కార్యక్రమం ముత్తుకూరు రెండవ సచివాలయంలో శుక్రవారం జరిగింది. సచివాలయం వద్ద ఆ సచివాలయం పరిధిలో జరిగిన వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారుల సంఖ్య, లబ్ధిదారులకు ఇచ్చిన మొత్తం జాబితాను , పార్టీ పతాకాన్నిపార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గండవరపు సుగుణ మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం దిశగా అభివృద్ధి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వచ్చే ఎన్నికల్లో కూడా గెలిచి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలన్నది ప్రజల ఆశయమని ఆమె తెలిపారు. అనంతరం మండల సచివాలయాల గృహ సారధి నెల్లూరు శివప్రసాద్ మాట్లాడుతూ వాలంటీర్లు ప్రజాప్రతినిధులు ఒక్కొక్క రోజు 15 ఇళ్లకు వెళ్లి ఆ ఇంట్లోని వారికి ప్రభుత్వం ద్వారా వివిధ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు అందుతున్న సంక్షేమం పథకాలను వారికి వివరించి, వారి ఇళ్లలో ఏమైనా సమస్యలు ఉన్నాయేమో అడిగి తెలుసుకోవాల్సి ఉంటుందన్నారు. అలాగే ఆయా కుటుంబాలు తిరిగి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అయ్యేందుకు ఏమైనా సలహాలు ఇస్తారేమో వారిని అడిగి తెలుసుకోవాల్సి ఉంటుందన్నారు. అనంతరం మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి జన్మదిన సందర్భంగా సచివాలయం వద్ద కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. అలాగే సచివాలయం వద్ద ఉన్న వాటర్ ప్లాంట్ ను ఎంపీపీ గంగవరం సుగుణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణ కుమార్,ఎంపీటీసీ సభ్యులు నవీద్ భాష, వెంకటేశ్వర్లు, జడ్పిటిసి సభ్యులు బందుల వెంకటసుబ్బయ్య, సర్పంచ్ బూదురు లక్ష్మి, నాయకులు గండవరపు సూరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సచివాలయ గృహసారధులకు జగనన్న కిట్లను అందజేశారు.

## జనన ధ్రువీకరణ పత్రం అందజేత

**విశాలాంధ్ర-కందుకూరు రూరల్:** గుడ్లూరు మండలం స్వర్ణజీపురం యానాది సంఘంకి చెందిన మాణికల తిరుపాలు చెంచమ్మ దంపతులకి 2014 లో పుట్టిన బాబు కి జనన ధ్రువ పత్రం (డేట్ అఫ్ బర్త్) సర్టిఫికెట్ లేకపోవడంతో స్కూల్లో జాయిన్ చేసుకోక ( ఆధార్ లేకపోవడం వల్ల ) కూలి పనులకి వెళుతున్న బాబుని అడిగి వివరాలు తెలుసుకొని వారి తల్లిదండ్రులను కలిసి శుక్రవారం కందుకూరు గవర్నమెంట్ హాస్పిటల్‌లో జనన ధ్రువీకరణ పత్రం కోవటం జరిగింది అందుకు సహకరించిన హాస్పటల్ సిబ్బంది ఖైనీడి చిన్నారావు యానాది సంక్షేమ సంఘం నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు చేవూరు దుర్గాప్రసాద్ అభినందనలు తెలిపారు

## ఎన్నికల సమరాన్ని తలపిస్తున్న ఉలవపాడు



**విశాలాంధ్ర - ఉలవపాడు :** మండల కేంద్రమైన ఉలవపాడులో ఇరు పార్టీల యొక్క ఇంటింటికి ప్రచార కార్యక్రమం ఎన్నికల వాతావరణాన్ని తలపిస్తుంది ఒకవైపు అధికార పార్టీ ముఖ్యమంత్రి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం ద్వారా సచివాలయాల పరిధిలో కార్యక్రమాలు నిర్వహిస్తూ గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేస్తుంటే అదే కోవలో తెలుగుదేశం పార్టీ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం ద్వారా ప్రజలలోకి వెళ్లి స్వయంగా కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటర్ నాగేశ్వరరావు పాల్గొని ప్రభుత్వంలోని పలు వైఫల్యాలను పంచాయితీ సమస్యలను ఎండగడుతూ తనదైన శైలిలో అధికార పార్టీని విమర్శిస్తున్నారు. ఈ పరిస్థితి చూస్తుంటే కార్యకర్తలు మరియు నాయకులు పోటాపోటీగా జరుగుతున్న ప్రచారం ఎన్నికల హడావుడి ముందుగానే మొదలైందా అని పలువురు చర్చించుకుంటున్నారు

## బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

**విశాలాంధ్ర -నెల్లూరు కార్పొరేషన్:** బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికై బాల్య వివాహాలను నిర్మూలించాలని, వివాహ చట్టాలపై ప్రజల్లో చైతన్యం పెంచాలని నగర పాలక సంస్థ మేయర్ స్రవంతి, కమిషనర్ వికాస్ మర్మత్, సీనియర్ సివిల్ జడ్జి వాణి లు పేర్కొన్నారు. బాల్య వివాహ నిరోధన మరియు పర్యవేక్షణ నగర పాలక సంస్థ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని శుక్రవారం కార్పొరేషన్ లోని ఏ.పి.జె.అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నిరోధక చట్టంపై అవగాహన కల్పించే పోస్టర్ ను ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల చట్టం 2020 ప్రకారంగా వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు, ప్రజా ప్రతినిధులతో నగర పాలక సంస్థలో మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసారని వెల్లడించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, వైద్యాధికారులు, పోలీసు విభాగం, సామాజిక కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, మేప్మా,నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏ గడప తొక్కినా ఒకటే ఒకటే మాట



**విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:** అడక్కుండానే భరోసా ఇస్తున్న నెల్లూరు నగర ప్రజలుఆద్యంతం ఆశక్తికరంగా సాగుతున్న మాజీ మంత్రి నారాయణ పర్యటన వెనకాల వస్తున్న కార్యకర్తలను బట్టి కాదు.స్వచ్ఛంధంగా వెంట నడుస్తున్న ప్రజలను చూస్తే తెలుస్తుంది ఒక నాయకుడి చరిష్మా ఏంటి అనేదిమాజీ మంత్రి నారాయణ చేపట్టిన నెల్లూరు నగర పర్యటన కు లభిస్తున్న విశేష ప్రజాదరణ చూస్తే తెలుస్తుంది....వారి హృదయాల్లో నారాయణ స్థానం ఏంటి అనేది. నెల్లూరు నగరంలోని డివిజన్లలో పర్యటిస్తున్న నారాయణకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. 15వ డివిజన్ పర్యటనలో భాగంగా వచ్చిన నారాయణకు స్థానిక టీడీపీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పార్టీ ఖండువాలు కప్పి,శాలువాలతో సత్కరించి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్థానిక వ్యాపారస్తులను ఆయన పలకరించగా వ్యాపారంలో కష్టానష్టలను చెప్పుకున్నారు. ఇళ్ల వద్దకు వెళ్లి ప్రజాలను పలకరించగా ఆప్యాయంగా మాట్లాడారు. ఇంటింటికీ వచ్చి తిరగాల్సిన అవసరం లేదని చెప్పిన ప్రజలు వారి ఓటు నారాయణకే వేస్తామని భరోసా ఇచ్చారు ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ నెల్లూరు నగరానికి మంచి భవిష్యత్ ఇవ్వాలనే లక్ష్యంతో భూగర్భ డ్రైనేజి నిర్మించారమని అన్నారు. దీని వలన దోమలు కూడా కనిపించవని చెప్పారు. అయితే వైసీపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్త పరిచారు. బలవంతంగానే కసులుపెట్టడం, అన్యాయంగా ఇబ్బంది పెట్టడం తప్ప వైసీపీ ప్రభుత్వానికి అభివృద్ధి ఊసే పట్టడం మండిపడ్డారు. అరాచక పాలన నుంచి త్వరలోనే ప్రజలకు విముక్తి లభిస్తుందని చెప్పిన ఆయన అత్యధిక మెజారిటీతో గెలిచి ప్రజలకు మంచి పరిపాలన అందిస్తామని భరోసా ఇచ్చారుటీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు నగరంలో ఒక రౌడీకి అభివృద్ధి ప్రదాతకు మధ్య ఎన్నికలు జరగనున్నాయని అన్నారు. శాశ్వతతాగునీరు,పార్కులు,రోడ్లు, నెక్లెస్ రోడ్డు.ఇలా చాలా అభివృద్ధి పనులు చేశామని వెల్లడించారు. ఎమ్మెల్యే అనిల్ కి మూడు చోట్ల ఓట్లు ఉన్నాయని చెప్తూ ఇది ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. దొంగ ఓట్లను అధికారపార్టీనేతలేప్రోత్సహిస్తున్నారని చెప్తూదీనిపై దృష్టి సారించాలని కలెక్టర్ నికోరారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక నారాయణ సహకారంతో నెల్లూరు నగరాన్ని చెన్నైకి పోటీగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కరీముల్లా, రాష్ట్ర కార్యదర్శి దొడ్డపునేని రాజనాయుడు, డివిజన్ అధ్యక్షుడు పెంచాల చౌదరి అంచురుశ్రీనివాసులునాయుడు, మాజీ కార్పొరేటార్ ఉచ్చిభువనేశ్వర ప్రసాద్ క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బిఎల్ఎలుటిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జూపూడి ప్రభాకర్ బ్రాహ్మణులపై చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

-ఉచ్చి భువనేశ్వర ప్రసాద్

**విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:** వైసీపీని, జగన్మోహన్ రెడ్డిని అభిమానించే బ్రాహ్మణ సోదరులారా ఒక్క సారి ఆలోచించండి.వైసీపీలో ఉన్నత స్థాయినాయకుడుగా ఉన్న జూపూడి ప్రభాకర్ రావుచెప్పుల తయారీ వ్యాపార సంస్థను నడుపుతున్న ఒక బ్రహ్మణుడిని గురించి బాపనోడు దళిత బిడ్డ కాళ్ళు పట్టుకొని షూ కొలతలు తీసుకొనే స్థాయికి మా పార్టీ తెచ్చిందని కావలి సమావేశంలో చెప్పడం పై వీడియోలో ఉంది. వాడు బ్రాహ్మణుడు అయినా వాడు చేస్తున్న వృత్తి ధర్మం ప్రకారం కుల మతాలకు అతీతంగా తాను ఆ బిడ్డ కాలి కొలతలు తీసుకొని షూ సప్లై చేసాడు. దీన్ని ఆ విధంగా బ్రాహ్మణ కులాన్ని బాపనోడు అంటూ జూపూడి ప్రభాకర్ వ్యంగంగా మాట్లాడదాన్ని ఖండిస్తున్నామన్నారు. జూపూడి ఆ విధంగా మాట్లాడితే వేదిక పైనున్న వైసీపీ పెద్దలు మౌనంగా ఉండడం బ్రాహ్మణుల పట్ల వైసీపీ విధానం తేటతెల్లమైంది.హిందూ సమాజంలో పుట్టి పురిటి చాటలో పడ్డనాటి నుంచి గిట్టి కాటికి పొయ్యే వరకు మంచి చెడుకు బ్రాహ్మణుడు అవసరంఏమిటోహిందూ సమాజానికి తెలుసు.బ్రాహ్మణులకుఆర్థికంగా అండగా ఉన్న బ్రాహ్మణ కార్పొరేషన్ ను నీరు గార్చి బ్రాహ్మణ జాతిని అన్యాయం చేయడమే కాకుండా వైసీపీ పార్టీ ఈ విధమైన వ్యాఖ్యలు చేయడం వైసీపీ బ్రాహ్మణ వ్యతిరేక విధానాలకు ప్రత్యక్ష సాక్షమా? ఒక్క సారి ఆలోచించండి బ్రాహ్మణ సోదరులారా అని తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ కార్పొరేటర్ భువనేశ్వర్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా కాకాని జన్మదిన వేడుకలు

**విశాలాంధ్ర-ముత్తుకూరు:** రాష్ట్ర వ్యవసాయ , సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, శాఖమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండలంలోని పలుచోట్ల వైసిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల కార్యాలయం వద్ద పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం జరిగింది.వైసీపీ మండల యువజన నాయకులు శ్రీపారెడ్డి జానకిరామిరెడ్డి రక్తదాన శిబిరం ఏర్పాట్లకు కృషి చేశా రు. అనంతరం మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ రంగం ద్వారా సంక్షేమ పథకాలు రైతులకు అందజేశారన్నారు. రైతుల కష్టాలు తెలిసిన మంత్రి రైతుల సంక్షేమం కోసం ఎంత కృషి చేశారని వారు తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో 300 మంది రక్తదానం చేశారని నాయకులు తెలిపారు. రెడ్ క్రాస్ సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామని నాయకులు తెలిపారు. అలాగే పైనాపురం రెండు గిరిజన కాలనీలలో నివాసం ఉండి గిరిజనులకు స్థానిక సర్పంచ్ దారా విజయ్ కుమార్ తన సొంత ఖర్చులతో దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కేంద్రంలో మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. రక్తదాన శిబిరంలో ఎంపీపీ గండవరపు సుగుణ, జడ్పిటిసి సభ్యులు బందెల వెంకటసుబ్బయ్య, సర్పంచ్ బూదురు లక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు నవీద్ భాష, వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్ రెడ్డి, నాయకులు నెల్లూరు శివప్రసాద్, దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, చెం గారెడ్డి దయాకర్ రెడ్డి, మస్తాన్, జమీల్ భాష, పాములసీనయ్య, రాగాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ

**విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:** ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు శుక్రవారం పత్రికా సమావేశం నిర్వహించి సాధ్యమైనంతవరకు కాలుష్యరహిత టపాసులనే కాల్చాలని సూచించి, అందరూ ఆనందంగా ముందు జాగ్రత్త చర్యలతో ప్రశాంత వాతావరణంలో దీపావళి పండుగ జరుపుకోవాలని ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వర్ రెడ్డి సూచించారు. అలాగే నిబంధనలు అతిక్రమించి బాణసంచా తయారీ, విక్రయించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదేవిధంగాజిల్లాలో బాణసంచా తయారీ, విక్రయాలు చేసేవారు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండి, ప్రభుత్వ నియమ నిబంధలకు లోబడి బాణసంచా విక్రయించాలి.ముందస్తు జాగ్రత్త చర్యల వల్లనే ప్రమాదాలను నివారించగలం-జిల్లాలో అక్రమంగా తయారయ్యే టపాసులు,సరఫరా, విక్రయాలుచేసే వారిపై ప్రత్యేక నిఘా అతిక్రమించివిక్రయించినాచట్ట ప్రకారం శిక్షార్హులు.ప్రజల శ్రేయస్సు కొరకు బాణసంచా తయారీ కేంద్రాలు, స్టోరేజ్ గోడౌన్స్, మందు గుండు సామాగ్రి విక్రయించే దుకాణాలనుపరిసర ప్రాంతాలభద్రతాపరమైనప్రామాణికలనుపాటిస్తున్నారా లేదా క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పోలీసు అధికారులనుయస్పిఆదేశించారు బాణసంచా వంటి పేలుడు పదార్థాలు ఇంట్లో నిల్వ ఉంచరాదు.బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత ప్రమాణాల మేరకు ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసుకొని విక్రయించుకోవాలి. బాణసంచా విక్రయ/తయారీ లైసెన్స్ కల్గిన దుకాణదారులు ప్రమాదాలు నివారణ కొరకు పాటించాల్సిన నియమ నిబంధనలు పాటించాలని ఆయన దుకాణదారులకు సూచించారు.జిల్లాలో ఎక్కడైనా బాణసంచా అక్రమ విక్రయాలు, నిల్వల సమాచారాన్ని ఉంటే స్థానిక పోలీసులకు లేదా పోలీస్డయల్ 112 ద్వారా పోలీసులకు తెలియజేయాలని సూచన.

## నియోజకవర్గ సంపద మీదనే దృష్టి పెట్టిన ప్రసన్న కుమార్ రెడ్డి

**విశాలాంధ్ర-విడవలూరు:** కోవూరు నియోజకవర్గ సంపద మీదనే ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి దృష్టి పెట్టారని ఆ దృష్టి ప్రజల సమస్యలపై లేదని కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొల్లం రెడ్డి దినేష్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విడవలూరు లోని మన్మధరావుపేట, జాన్ పేట, అంబేద్కర్ నగర్ కాలనీలలో ప్రతి అడుగు ప్రజల కోసం కార్యక్రమంలో ప్రతి ఇల్లు తిరిగి కరపత్రాలు అందజేశారు ఈ సందర్భంగా జాన్ పేటలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రజల కొరకు అనేక సంక్షేమ పథకాలు పెట్టి ప్రజల శ్రేయస్సు కొరకు పాటు పడ్డారని తెలిపారు. ప్రతి ఎస్సీ ఎస్టీ కాలనీలలో సిమెంట్ రోడ్లు వేయించామన్నారు ఓటర్ లిస్టులో చాలా అవకతవకలు జరిగాయని దీనికి కారణం ప్రభుత్వమే కారణం అని అన్నారు దీనిపై ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. ఏపీకి జగన్ అవసరమా అని ఒక కార్యక్రమం పెట్టారని, ఆ కార్యక్రమానికి ప్రభుత్వం కార్యాలయాలను వాడుకున్నారని ఏపీకి జగన్ అవసరం లేదని ప్రజలు అంటున్నారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ శ్రీనివాసులు రెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ ,ప్రతినిధి చెముకుల చైతన్య, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెముకుల శ్రీనివాసులు, మండల మహిళా అధ్యక్షురాలు కామేశ్వరమ్మ, భవానమ్మ తెలుగుదేశం నాయకులు ఎస్ సత్యం రెడ్డి తాటిపత్రి సుధాకర్ తాతా బాలకృష్ణ నక్కా జాన్ ప్రభాకర్ సుమన్, అనపల్లి ధనుంజయ, బుట్టల శ్రీనివాసులు, కొమరగిరి గోపి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేత

**విశాలాంధ్ర - కావలి:** ఇటీవల నిర్వహించిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ (ఎన్ఎంఎంఎస్) మోడల్ పరీక్షలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు శుక్రవారం బహుమతులను అందజేశారు. రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు ఎం.వి. ప్రసాద రావు ఆధ్వర్యంలో వారి సతీమణి, విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు బీవీ రత్నమ్మ పేరుమీద విజేతలకు స్థానిక విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలనందు విద్యార్థులకు అభినందనలు తెలిపి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కావలి పట్టణ మండల విద్యాశాఖధికారులు సి.హెచ్. వెంకటసుబ్బయ్య, బి.గోవిందయ్య విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఎంఎంఎస్ నమూనా పరీక్షలు నిర్వహించడం వలన పిల్లలలోని సృజనాత్మక శక్తిని వెలికి తీయడము, సమయ స్ఫూర్తిని, జ్ఞాపక శక్తిని పిల్లలలో అభివృద్ధి పరచడము, అలాగే ఓఎంఆర్ షీటును సరియైన పద్ధతిలో నిర్ణీత కాలములో భర్తీ చేయడము, సరైన జవాబులను వ్రాయడం, విద్యార్థుల అభివృద్ధికి దోహదపడగలవని తెలియచేశారు. అలాగే విశ్రాంత వసతి గృహ సంక్షేమాధికారి బాష మాట్లాడుతూ విజేతలకు మెమెంటోలు, ప్రశంసా పత్రములు, గిఫ్ట్ బాక్స్ లు అందచేసి, విద్యార్థులను ప్రోత్సహించడమే బీవీ రత్నమ్మ కు ఘనమైన నివాళులు అర్పించడం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వశాంతి, ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ డివి రమణయ్య, హరినాద్, గంగాధర్, రమేష్, లక్ష్మయ్య, బాలిరెడ్డి, సుబ్బయ్య పాల్గొని ఉత్తమ ర్యాంకులు సాధించిన ఆంధ్ర కేసరి పాఠశాల విద్యార్థులు, కే.గౌతమ్ సాయి, జి ధీరజ్ కుమార్, టి.వి.జి.వర్షిత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జలదంకి కి చెందిన టి.కావ్య లకు ఆశీస్సులు తెలియచేశారు. ప్రోత్సాహక బహుమతులు 30 మందికి అందజేశారు.

## అటవీశాఖ ఉద్యోగులచే రక్తదానం

**విశాలాంధ్ర - కావలి:** రాష్ట్ర అటవీ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా రెడ్ క్రాస్ లో శుక్రవారం రక్తదానం చేసారు. ఈ సందర్భంగా అటవీ అధికారులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబరు 10వ తేదీన గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ చేతిలో ప్రాణాలు కోల్పోయిన ఐఎఫ్ఎస్ అధికారి శ్రీనివాస్ స్మరణార్థం అమరవీరుల సంస్మరణ దినాన్ని నిర్వహిస్తామని తెలిపారు. అటవీ అధికారులు తమ ప్రాణాలను లెక్కచేయకుండా కలప స్మగర్ల తో, తీవ్ర వాదుల తో పోరాటం చేసి, వారు చేసిన దాడులలో ప్రాణాలు కోల్పోయిన అటవీశాఖ అమరవీరుల అత్మ కు శాంతి కలగాలని శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి సేవలను ఈ రోజు గుర్తు చేసుకుంటామని అన్నారు. కొన్ని చోట్ల రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అటవీ అమరవీరుల త్యాగానికి గుర్తుగా అటవీ శాఖకు సంబంధించిన పలువురు రక్తదానం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వై శేషబాబు, ఆర్ సుమన్, కె సురేష్, ఐ అనీల్ కుమార్, కె పవన్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి :కమిషనర్

**విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు :** ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికై బాల్య వివాహాలను నిర్మూలించాలని, వివాహ చట్టాలపై ప్రజల్లో చైతన్యం పెంచాలని నగర పాలక సంస్థమేయర్ స్రవంతికమిషనర్ వికాస్ మర్మత్, సీనియర్ సివిల్జడ్జివాణిలు పేర్కొన్నారు. బాల్య వివాహ నిరోధన పర్యవేక్షణ నగర పాలక సంస్థ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని శుక్రవారం కార్పొరేషన్ లోని ఏపిజె అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నిరోధక చట్టంపై అవగాహన కల్పించే పోస్టర్ ను ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల చట్టం 2020 ప్రకారంగా వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు, ప్రజా ప్రతినిధులతో నగర పాలక సంస్థలో మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసారని వెల్లడించారు. బాల్య వివాహాలకు నిరక్షరాస్యత, పేదరికం ప్రధాన కారణాలని, నిర్బంధ విద్యను అమలు చేయడం వల్లనే మంచి ఫలితాలు సాధించగలమని తెలిపారు. విద్యార్థి స్థాయిలో బాలికలకు శరీర నిర్మాణ శాస్త్రం, వివాహ వయస్సు వంటి సామాజిక అంశాలపై అవగాహన కల్పించి, వారి కుటుంబంలోని పెద్దలతో స్వయంగా వారే అన్ని విషయాలను చర్చించే విధంగా విద్యా వ్యవస్థ ఉండాలని వారు ఆకాంక్షించారు. శరీరం పూర్తి స్థాయిలోపరిపక్వతరానివయసులో వివాహాలుచేయడంవల్ల బలహీనమైన సంతానము కలిగే అవకాశాలు చాలా ఎక్కువ అని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. బాల్య వివాహాలను నిరోధించడంతో పాటు, చిన్న వయసులోనే గర్భం దాల్చిన బాలికలను గుర్తించడాన్ని ప్రధాన లక్ష్యంగా చేసుకునేలా కార్యాచరణ ప్రణాళికను కమిటీ రూపొందించాలని వారు సూచించారు.ఈ సమావేశంలో కార్పొరేటర్లు, వైద్యాధికారులు, పోలీసు విభాగం, సామాజిక కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, మేప్మా,నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేక మేడల్లా కూలుతున్న జగనన్న ఇళ్లు

### - తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మాలేపాటి ధ్వజం

**విశాలాంధ్ర - కావలి:** రెండు రోజుల క్రితం కావలిలో కురిసిన చిరుజల్లులకే జగనన్న ఇళ్లు పేక మేడల్లా కూలిపోతున్నాయని కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ధ్వజమెత్తారు. సుబ్బానాయుడు ఆధ్వర్యంలో సుక్రవం కావలి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు బొమ్మి సురేంద్ర, తెలుగుదేశం పార్టీ పట్టణ, రూరల్ మండల నాయకులు వందలాది సంఖ్యలో జగనన్న కాలనీలను సందర్శించారు. ఇళ్ల నిర్మాణ నాణ్యతను చూసి పార్టీ శ్రేణులు అవాక్కైనారు. జగనన్న ఇళ్ల నిర్మాణంలో జరుగుతున్న "అంతులేని అవినీతి"పై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. జగనన్న ఇళ్లు కాదు పిచ్చుక గూళ్ళని, అవినీతి సీఎం డౌన్ డౌన్, నిర్మాణ పనుల్లో జరిగిన అవినీతిపై విచారణ జరపాలి అంటూ నినాదాలు చేశారు. నాసిరకం రాయి, కల్తీ ఇసుక, నాసిరకం సిమెంటు, వాడకంతో ఇళ్ల నిర్మాణం జరుగుతున్నట్లుగా గుర్తించి, ఇంత నాసిరకంగా నిర్మాణం చేస్తున్న ఇళ్లను పేదలకు ఎలా ఇస్తారని, చిరుజల్లులకే కూలిపోతుంటే ఒక మాదిరి గాలివానకు మొత్తం ఇల్లు నేలమట్టమవుతాయని, ఈ నాసిరకపు ఇళ్లల్లో నివసించబోయే పేదలకు ప్రాణాల దక్కుతాయా? అని ఆవేదన వ్యక్తం చేశారు. పిచ్చుక గూళ్ళు, కాకుల గూళ్ళు అయినా గట్టిగా ఉంటాయేమో కానీ జగనన్న ఇల్లు మాత్రం పిట్టల గూళ్ళు కంటే అన్యాయంగా ఉన్నాయని అన్నారు. ఇల్లు కాదు, ఊర్లు నిర్మిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ఎమ్మెల్యే ఆచరణలో పేదలకు మృత్యు గృహాలను నిర్మిస్తున్నారని ఎద్దేవా చేశారు. పేదలకు ఇల్లు నిర్మిస్తున్నామని పేరుమీద అంతులేని అవినీతికి తెరతీసారని అన్నారు. వారి లక్ష్యం పేదలకు ఇల్లు కాదని, ఆ డబ్బును అప్పనంగా దిగమింగడమే అసలు లక్ష్యం అని, ఈ ఇళ్ల నిర్మాణాన్ని చూస్తే అర్థమవుతుందని అన్నారు. ఈ ఇళ్ల నిర్మాణం చూస్తే పేదల పట్ల ఎంత శ్రద్ధ ఉందో అర్థమవుతుందని అన్నారు. జగనన్న ఇళ్ల లబ్ధిదారులు తక్షణమే తమ ఇళ్ళను పరిశీలించి నాణ్యత గురించి ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. కూలుతున్న జగనన్న ఇళ్ల నిర్మాణంపై, నాణ్యత ప్రమాణాలపై, అవినీతిపై, జగనన్న లేఅవుట్ పేరుతో జరిగిన అక్రమ గ్రావెల్ పై విచారణ జరిపించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి జ్యోతి బాబురావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, బొట్లగుంట శ్రీహరి నాయుడు, శానం హరి, గొట్టిపాటి రాము, ఎగూరి చంద్రశేఖర్, తదితరులూ పాల్గొన్నారు.

## బహుజనులందరూ జగనన్న పాలనలో అభివృద్ధి చెందారనడం అన్యాయం

### - దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి

**విశాలాంధ్ర - కావలి :** ఇటీవల కావలిలో జరిగిన సామాజిక సాధికార చైతన్య యాత్ర సందర్భంగా బీద మస్తాన్ రావు, జూపూడి ప్రభాకర్ లు మాట్లాడుతూ జగనన్న రాజ్యంలో 95 శాతం వరకు బహుజనులు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందారని, ఈసారి జగనన్న గెలిస్తే బడుగువర్గాలు 5శాతం కూడా అభివృద్ధి చెందుతారని చెప్పడం అన్యాయమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. శుక్రవారం కావలి పట్టణంలోని జర్నలిస్టు క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ జూపూడి ప్రభాకర్ తన చేతుల మీదుగా తెలుగుదేశం ప్రభుత్వంలో ఇన్నోవా కార్లు 50, ట్రాక్టర్లు 100 ఆటోలు 100, జె.సి.బి.లు 20, వరికోత మిషన్లు 20, కేంద్ర ప్రభుత్వం కర్మచారి యోజన కింద మాదిగలకు 150 కోట్లు రుణాల రూపంలో ఇవ్వలేదా? అని ప్రశ్నించారు. అలాగే భూమి కొనుగోలు పథకం కింద ఒకొక్క ఎకరా 10 లక్షల రూపాయల చొప్పున 500 ఎకరాలు కొని దళిత గిరిజనులకు నీ చేతుల మీదుగా చేయలేదా? ఎస్.సి., ఎస్.టి. కార్పొరేషన్ల ద్వారా పంచాయతీకి 50 లోన్లు లెక్కన 5 సంవత్సరాలు పంపిణీ చేయలేదా? ఇన్ని కోట్ల రూపాయలు బడుగువర్గాలకు పంపిణీ చేస్తే జగనన్న రాజ్యంలో ఒక్క రుణమన్నాపేద ప్రజలకు ఇప్పించావా? అని ప్రశ్నించారు. ఒక్క ఆటో అయినా దళితులకు ఇప్పించామా? ఎందుకు దళితులను అడ్డుపెట్టుకుని, ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీ జెండా ఎత్తుతూ దళితులను మోసం చేస్తున్నారని అన్నారు. ఒక్క పథకం కూడా జగనన్న రాజ్యంలో దళిత, గిరిజనులకు ఇవ్వకపోగా సామాజిక చైతన్య యాత్ర పేరుతో సమాజంలో ఉన్న బడుగువర్గాలను మోసం చేస్తున్నారని తెలిపారు. బీద మస్తాన్ రావు చేతులమీదుగా భూ కొనుగోలు పథకం లబ్దిదారులకు, చెరువులో చేపలు పట్టే దళిత, యానాదులకు స్కూటీలు, వలలు, ఫ్రిజ్ లు కోట్ల రూపాయలతో పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పుడు జగనన్న రాజ్యంలో ఏమైనా పంపిణీ చేశారా? మీ ఆస్తులు కాపాడుకోవడానికి, మీరు చేసిన కుంభకోణాలు కప్పిపెట్టుకోవడానికి అన్నారు. మీరు సాయం చేయకపోగా మరలా 95 శాతం అభివృద్ధి చెందారని చెప్పడం దుర్మార్గమైన విషయమన్నారు. బడుగువర్గాల కోసం పోరాడి ఈ రెండు నెలల్లో అయిన రుణాలు ఇప్పించాలని, పై తెలిపిన పథకాలన్నీ అమలు పరచటానికి జగనన్నతో పోరాడాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్డా వాసు, అశోక్, చౌటూరి వెంకట రత్నం, జరుగుమల్లి విజయరత్నం, లక్ష్మినర్సు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి జగనే ఎందుకు సిఎం కావాలి కార్యక్రమంలో ఎమ్మెల్యే

**విశాలాంధ్ర-కందుకూరు రూరల్:** కందుకూరు నియోజకవర్గం కందుకూరు మండలం లోని ఓగూరు గ్రామ సచివాలయం పరిధిలో "మా నమ్మకం నువ్వే జగనన్న" ,"ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే" కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమనికి గౌరవ శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి హాజరై గృహసారదులు, వాలంటీర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమం లో పాల్గొన్నారు. కందుకూరు మండల లోని ఓగూరు గ్రామ సచివాలయం పరిధిలో సీఎం జగనన్న ప్రవేశ పెట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు ఎంత లబ్ది పొందింది వారికి తెలియజేసేలా "సంక్షేమ పథకం బోర్డు" ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ "ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే" కార్యక్రమంలో ఓగూరు గ్రామ సచివాలయం పరిధిలోని ప్రజలు సీఎం జగనన్న నవరత్నాలలో భాగంగా ప్రవేశ పెట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రత్యక్ష నగదు బదిలీ 16,40,21,379 రూపాయలు లబ్ది,అలాగే పరోక్ష ప్రయోజనాల బదిలీ ద్వారా 3,91,36,553 రూపాయలు లబ్ది పొందారని,మొత్తంగా 20,31,57,932 రూపాయలను లబ్ది చేకూర్చే విధంగా మన ప్రభుత్వం పాలన సాగిందన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు గంగవరపు వెంకటరావు కందుకూరు మండల %జీజూ% కో-ఆర్డినేటర్ చీమల వెంకట రాజా , కందుకూరు మండల ఎంపీపీ ఇంటూరి సుశీల, కందుకూరు మండల జెడ్పీటీసీ తొట్టెంపూడి అనసూ యమ్మ, కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావు, కొండికం దుకూరు సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య, పార్టీ నాయకులు తొట్టెంపూడి శ్రీనివాసరావు, ఇంటూరి మాధవరావు, ఈదర రమేష్ బాబు, ఓగూరు సచివాలయం కన్వీనర్లు చల్లా శ్రీనివాసరావు, కుందూరు శ్రీనివాసరెడ్డి, దగ్గుమాటి కోటయ్య, ఓగూరు గ్రామ నాయకులు యనమద్రి మాచర్ల య్య, అల్లం రాదయ్య, గృహ సారథులు, వాలంటీర్లు, లబ్దిదారులు, ప్రజలు మరియు సచివాలయ పరిధిలోని స్థానిక వైఎస్సా ర్సీపీ నాయకులు, పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గృహ నిర్మాణ శాఖ కార్యాలయాన్ని ముట్టడించిన టిడిపి శ్రేణులు

**విశాలాంధ్ర -కావలి :** స్థానిక గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయాన్ని కావలి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానా యుడు ఆధ్వర్యంలో శుక్రవారం ముట్టడి చేశారు. జగనన్న మెగా లేఔట్ ను సందర్శించిన టిడిపి శ్రేణులు, అక్కడి నాసి రకం పనుల గురించి అడగడానికి కార్యాలయానికి విచ్చేశారు. టిడిపి నాయకులు కార్యాల యానికి వస్తున్నారని తెలుసుకొని హౌసింగ్ అధికారులు ముందు గానే వెళ్ళిపోయారు.

### పరమచెత్త పాలనతో రికార్డు సృష్టించిన జగన్ - ఇంటూరి

**విశాలాంధ్ర - ఉలవపాడు :** ఉలవపాడు మండలం ఉలవపాడు పంచాయతీలోని దర్గా సెంటర్ ప్రాంతంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమములో లిఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరమచెత్తగా పరిపాలించడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రికార్డ్ సృష్టించారని, ఈ నాలుగేళ్లలో ఒక్క మంచిపని కూడా చేయలేక చతికలబడ్డారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు అంచుపోగు వాసు నాయకులు బడితల శివప్రసాద్, బడితల సాంబయ్య, గండవరం చిట్టిబాబు, షేక్ ఖాదర్ బాషా, పఠాన్ షాహుల్, చింతల సింగయ్య, చిరుతోటి గిరిబాబు, దామతోటి కొండయ్య, దాసరి వెంకటేష్, చిరుతోటి ఫణీంద్ర బాబు, ఎందేటి శ్రీ హరి, దామతోటి కొండయ్య, అలీ, కళ్యాణ్, గంట కృష్ణ, బొద్దు ప్రసాద్, ఓగుపోయిన రామకోటు, బెల్లం కృష్ణమోహన్, రావినూతల రమేష్, బత్తిన రమేష్, కంబోతు శ్రీనివాసులు, అమరనేని రాములు, మద్దసాని మహేంద్ర, గోత్తుల జనార్దన్, బాపనపల్లి పవన్ కుమార్, అమ్మనబ్రోలు రవీంద్ర, అమ్మనబ్రోలు శ్రీనివాసులు, ఎందేటి శ్రీనివాసులు, అమ్మనబ్రోలు మాధవరావు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు..

## నేడు నగరంలో విద్యుత్ సరఫరానిలిపివేత

**విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు** 33/11 కె.వి. ఇరుకాలమ్మ సబ్ స్టేషన్ నందు గల 11 కె.వి. శాంతినగర్ ఫీడర్ నందు మరమ్మతుల కారణంగా ఉదయం 8.30 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. దీని కారణంగా శాంతినగర్, బట్వాడి పాలెం పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదు. ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 వరకు కపాడి పాలెం, రైల్వే స్టేషన్ ,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిసర ప్రాంతాలల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. 33/11 ఎం.జి.నగర్ సబ్ స్టేషన్ 11 కె.వి. ఎం. ఎస్.ఆర్. ఫీడర్లో మరమ్మ తులు చెట్ల కొమ్మల తొలగింపు కారణముగా బ్రహ్మానంద పురం, రాజా గోపాల్ పురం , డి ఈ ఓ ఆఫీసు,బొల్లినేని హాస్పిటల్ మరియు రోడ్ ప్రాంతంలో ఉ 08-00 గ నుండి మ 01-30 గ వరకు విద్యుత్తుకు అంతరాయం కలుగును బీ.వీ. నగర్ సబ్ స్టేషన్ లోని 11 కె.వి. వెంకటాద్రి ఫీడర్ పదారు పల్లి సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ కారణంగా మాగుంట లేఅవుట్, కింగ్స్ కోర్టు అవెన్యూ, లెక్చరర్స్ కాలనీ, పదారుపల్లి, సప్తగిరి కాలనీ, సుందరయ్య కాలనీ పరిసర ప్రాంతంలో ఉదయం 08.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగును. హరనాథపురం సబ్ స్టేషన్ పరిధిలో పార్ధసారథి నగర్ ఫీడర్ మరమ్మత్తులు కారణంగా సబ్ స్టేషన్ పార్ధసారధి నగర్ పరిసర ప్రాంతాలు గోమతి నగర్ సబ్ స్టేషన్ పరిధిలో ఇస్కాన్ సిటీ, గోమతి నగర్ తదితర ప్రాంతాలలో మరియు రైతు బజార్ సబ్ స్టేషన్ పరిధిలో వీవర్స్ కాలనీ, విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది

## గోవర్ధన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చంద్ర

**విశాలాంధ్ర-మనుబోలు:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్దన్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం స్థానిక మనుబోలు హాస్టల్ లో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసి అనంతరం హాస్టల్ విద్యార్థులు సమక్షంలోకేక్ కటింగ్ చేసిన మన బోలు ఉపసర్పంచ్ మండల కన్వీనర్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టమూరు అజయ్ కుమార్ రెడ్డి.మనుబోలు మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హర గోపాల్ రెడ్డి. మన్నెమాల సాయి మోహన్ రెడ్డి.నెట్ క్యఫ్ డైరెక్టర్ దాసరి భాస్కర్ గౌడ్. యడ్డెం మల్లికార్జున్ రెడ్డి .ఎంపీపీ గుండాల వజ్రమ్మ. ఎంపిటిసి దువ్వూరు రాజేశ్వరమ్మ. సుధాకర్ రెడ్డి. సురపనేని కిషోర్ నాయుడు. మాన్నెమల సుధీర్ రెడ్డి ముంగర రవీందర్ రెడ్డి. కోసూరు కోటేశ్వరగౌడ్. దాసరి మహేంద్ర వర్మ. గుంజి రమేష్ తుపాకుల గిరి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ద్వారా రాయితీ శనగల పంపిణీ

**విశాలాంధ్ర-కందుకూరు రూరల్:** కందుకూరు మండలంలోని ఓగూరు రైతు భరోసా కేంద్రంలో కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీధర రెడ్డి 200 క్వింటాళ్ల కాక్ 2 తెల్ల శనగలు 130 మంది రైతులకు 40 శాతం రాయితీతో శనగ విత్తనాలను పంపిణీ చేసారు, అలాగే రైతు భరోసా కేంద్రంలోని విత్తనాల నాణ్యత పరిశీలించి, రైతులకు మొలక శాతం కట్టి తదుపరి పంపిణీ చేయాలని సూచించారు, అలాగే రైతులు కూడా మొలక శాతం పరిశీలించి , బాగా ఉంది అని నిర్ధారించిన తర్వాత భూమి లో విత్తన శుద్ధి చేసుకొని విత్తుకోవాలి అని తెలియజేశారు,రైతులందరూ వ్యవసాయ శాఖ సలహాలు సూచనలు పాటించాలని,ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు, కార్యక్రమంలో వారి వెంట మండల వ్యవసాయాధికారి వి రాము, గ్రామ వ్యవసాయ సహాయకుడు కే శరత్ కుమార్, తొట్టెంపూడి శ్రీనివాసులు, చీమల రాజా మరియు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి కాకాని బర్తడే

### మన్నెమాల ఆధ్వర్యంలో భారీ అన్నదానం

**విశాలాంధ్ర-మనుబోలు:** వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి జన్మదిన సందర్భంగా మనుబోలు మండలం పిడూరు మాజీ సర్పంచ్ సీనియర్ వైసీపీ నాయకులు మన్నెమాల సాయి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పిడూర్ రోడ్డు లోని సాయిబాబా గుడి వద్ద భారీ అన్నదాన కార్యక్రమం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి మంత్రి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ప్రార్థించారు. అదేవిధంగా మనుబోలు బాలుర బాలికల హాస్టల్ లో ఉప సర్పంచ్ కరివేటి చంద్రశేఖర్ రెడ్డి దుప్పట్లను పంపిణీ చేశారు.మండల వ్యాప్తంగా మంత్రి జన్మదిన వేడుకలు అంగరంగ వైభోగంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మన్నెమాల మాట్లాడుతూ మంత్రి కాకాని సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపారని తెలిపారు. మంత్రి కాకాణి కి కుటుంబ సభ్యులకు సాయిబాబా ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ప్రార్థిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చిట్టమూరు అనిమ్మ ఎంపీపీ వజ్రమ్మ ,రెడ్ క్యాప్ చైర్మన్ దాసర్ భాస్కర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టమూరు అజయ్ కుమార్ రెడ్డి ,మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి , మంత్రి కాక నీకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడెం మల్లికార్జున్ రెడ్డి,ముంగర రవీందర్ రెడ్డి, మన్నెమాల సుధీర్ రెడ్డి, కిషోర్ నాయుడు ,మహేంద్ర వర్మ, గుంజి రమేష్ పాల్గొన్నారు.

## పోతురాజు స్వామి నాగ వాసాలు శిలల పునఃప్రతిష్ఠ

**విశాలాంధ్ర-కందుకూరు రూరల్:** కందుకూరు పట్టణంలోని పోతురాజు స్వామి గుడి వద్ద నాగ వాసాలు శిలల పునఃప్రతిష్ఠా కార్యక్రమం డిసెంబరు 2వ తేదీన నిర్వహించాలని గ్రామ పెద్దలు నిర్ణయించారు. కారంపూడి పిడుగు తరుణ్ చెన్నకేశవ పీఠాధిపతి సంస్థాన్ పల్నాటి వీరాచరా పీఠం నిర్వాహకులు బొగ్గరం విజయ్ కుమార్ స్వామి శుక్రవారం కందుకూరు చేరుకుని ముహూర్తం ఖరారు చేశారు. గ్రామ దేవతల వారసత్వపు ధర్మకర్త దివి లింగయ్య నాయుడు, పోతురాజు స్వామి ఆచార వంతులు, గ్రామ పెద్దలు కలిసి చర్చించారు. రెండు రోజుల పాటు శాస్త్రోక్తంగా ఆచార కార్యక్రమాలను విధిగా పాటించి, పునఃప్రతిష్ఠ కార్యక్రమం జరపాలని కారంపూడి స్వామి నిర్వాహకులకు సూచించారు. డిసెంబరు ఒకటవ తేది శుక్రవారం సాయంత్రం బంగారమ్మ గుడి వద్ద నుండి చెన్నకేశవస్వామి ఊరేగింపు. రెండవ తేది ఆదివారం ఉదయం 10:22 గంటలకు పోతురాజు స్వామి ఆలయం వద్ద నాగ వాసాలు శిలల పునఃప్రతిష్ఠ కార్యక్రమం, ముత్తరాశి పాలెం నుండి పోతురాజు స్వామి బోణం, కార్యక్రమాలు జరుగునని గ్రామ దేవతల వారసత్వపు ధర్మకర్త లింగయ్య నాయుడు తెలిపారు. పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు, భక్తులు తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పిడికిటి వెంకటేశ్వర్లు, పల్నాటి చెన్నయ్య, మాదాల మాల్యాద్రి, తొట్టెంపూడి వెంకయ్య మరియు కొంగల నాగరాజు, వడ్డెళ్ళ రవిచంద్ర, ఆముదాల పల్లి ఆదినారాయణ, ఎండ్లూరి విష్ణు, దావులూరి శేషమ్మ, గొట్టిముక్కల గోవర్ధన్, పంది మాల్యాద్రి, గుబ్బరబోయిన రామరాజు, తల్లపనేని, శ్రీనువాసులు, మంగపాటి శ్రీనివాసులు, క్రిష్టయ్య, పంది పోతురాజు, రుద్రబోయిన నరశింగరావు, మోసంగి కోటేశ్వరరావు, కొమ్ముల పోతురాజు పాల్గొన్నారు.

## నలందలో అలరించిన ఫుడ్ ఫెస్టివల్

**విశాలాంధ్ర - కావలి :** పట్టణంలోని గాయత్రి నగర్ నలంద హైస్కూల్ లో శుక్రవారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం అలరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ మాధవ రెడ్డి, డాక్టర్ శివప్రసాద్, నలంద పాఠశాల కరస్పాండెంట్ ఎం.డి.వసీం, పాఠశాల ప్రిన్సిపాల్ యస్. ఉమ విచ్చేశారు. ఇంట్లో తయారు చేసుకొని వచ్చిన అనేక రకాల వంటకాలను విద్యార్థుల తల్లిదండ్రులు ఈ ప్రదర్శనలో ఉంచారు. ఈ కార్యక్రమంలో అతిథులు పిల్లలకు అందించవలసిన సమతుల, పౌష్టికాహారం, మంచి ఆహారపు అలవాట్ల గురించి తల్లిదండ్రులకు వివరించారు. మార్కెట్లో లభించే జంక్ ఫుడ్ వలన కలిగే దుష్పరిణామాలను కూడా వివరించారు. పాఠశాల కరస్పాండెంట్ ఎం.డి.వసీం మాట్లాడుతూ పాఠశాల నందు పిల్లలకు మంచి ఆహారపు అలవాట్లను, క్రమశిక్షణను నేర్పడం జరుగుతుందని తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా తల్లిదండ్రులు పిల్లలకు అందించవలసిన ఆహారం పట్ల అవగాహన కలిగించడం మాకు ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులకు బహుమతులను అందజేశారు.